నీట్ విద్యార్థి ఆత్మహత్య

వీయాష్ జస్వాల్ (ఫైల్)

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14: నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థి.. మనస్తాపంతో ఐదు అంతస్తుల భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్‌ఐ రాంనారాయణ కథనం ప్రకారం.. జీడిమెట్లలోని చంద్రోదయ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తులో ఉంటున్న అరవింద్, వీను జస్వాల్ దంపతుల కుమారుడు వీయాష్ జస్వాల్(22) సుచిత్రలోని ఓ ఇనిస్టిట్యూట్‌లో నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాడు. శనివారం రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి టీవీలో ఐపీఎల్ మ్యాచ్ చూశాడు. ఆ తర్వాత అందరూ కలిసి హాల్‌లోనే పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో తన ఇనిస్టిట్యూట్ గ్రూప్‌లో 'సారీ ఫ్రెండ్స్.. తాను చనిపోవాలని అనుకుంటున్నాను.. సారీ అమ్మా నాన్న'.. అని మెసేజ్ పెట్టి.. తాను ఉంటున్న ఇంటి బాల్కనీలోని ఐదో అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. అయితే, గ్రూప్‌లో వచ్చిన మెసేజ్ చూసిన తోటి ఫ్రెండ్స్.. వీయాష్ తల్లి వీను జస్వాల్‌కు ఫోన్‌చేసి.. మెసేజ్ గూర్చి చెప్పారు. వెంటనే ఆమె బాల్కనీలోకి వెళ్లి చూడగా.. కిందపడిపోయిన కొడుకు కనిపించాడు. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు తాను తీసుకుంటున్న లాంగ్‌టర్మ్ కోర్సులోని కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో పాటు రాబోయే నీట్ పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించడం కష్టమని భావించి ఉంటాడని, దీంతో అతడు మనస్తాపం చెంది మృతి చెందినట్లు సమాచారం. మృతుడి తండ్రి అరవింద్ జస్వాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రైలు కింద పడి..

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 14: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా, నాచారంలోని శ్రీరాంనగర్ ప్రాంతానికి చెందిన ఎం. భాస్కర్ (42) కూలీ. భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. దీంతో అతడి భార్య ఇబ్రహీంపట్నంలో ఉంటున్న పుట్టింటికి వెళ్లిపోయింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసైన అతడు జీవితంపై విరక్తి చెంది శనివారం లాలాగూడ– మౌలాలి రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

పొడి గంజాయి, చాక్లెట్లు స్వాధీనం

జగద్గిరిగుట్టలో నిందితుడి అరెస్టు

జగద్గిరిగుట్ట,ఏప్రిల్ 14: కిరాణా దుకాణం ముసుగులో సాగిస్తున్న గంజాయి దందా జగద్గిరిగుట్టలో బయటపడింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట అంజయ్యనగర్ నివాసి మనోజ్‌కుమార్ అగర్వాల్ (54) కొంతకాలంగా జయశ్రీ ట్రేడర్స్ పేరుతో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశలో అతడు కోల్‌కతలో గంజాయి సరఫరా చేసే మోహన్‌తో చేతులు కలిపాడు. కిరాణా దుకాణంలోనే గంజాయి దాచి, పొడి గంజాయితో పాటు, గంజాయితో తయారైన చాక్లెట్లను కూడా విక్రయిస్తున్నాడు. కోల్‌కత నుంచి మోహన్ గంజాయిని హైదరాబాద్‌కు సరఫరా చేస్తుండగా.. కిరాణా షాపు ముసుగులో మనోజ్‌కుమార్ విక్రయిస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌ఓటీ, స్థానిక పోలీసులు ఆదివారం దుకాణంపై దాడి చేశాడు. రూ.1.66లక్షల విలువైన నాలుగు కిలోల గంజాయి పొడి, 160 గంజాయితో తయారు చేసిన చాక్లెట్ల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మనోజ్ కుమార్ అగర్వాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మోహన్ పరారీలో ఉన్నాడని తెలిపారు.

వ్యాపారవేత్త కిడ్నాప్ కేసులో..

బంజారాహిల్స్, ఏప్రిల్ 14: జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేటు సంస్థ యాజమాన్య హక్కుల బదలాయింపు వ్యవహారంలో జోక్యం చేసుకోవడంతో పాటు కిడ్నాప్, బ్లాక్ మెయిల్ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీతో పాటు ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్‌ఐ మల్లికార్జున్‌పై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. జూబ్లీహిల్స్‌లోని క్రియా హెల్త్ కేర్ సంస్థకు సంబంధించిన లావాదేవీల్లో వ్యాపారవేత్త వేణుమాధవ్‌తో అదే సంస్థలో డైరెక్టర్లుగా ఉన్నవారి మధ్య వివాదం ఉంది. ఈ వివాదం సెటిల్‌మెంట్‌కు 2018, నవంబర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు కిడ్నాప్ చేయడంతో పాటు అప్పటి డీసీపీ రాధాకిషన్‌రావు, ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్‌ఐ మల్లికార్జున్ తదితరులు తనను బెదిరించి, తన పేరుతో ఉన్న షేర్లను సంస్థలోని ఇతర డైరెక్టర్ల పేర్లపై బలవంతంగా మార్పిడి చేయించారంటూ ఇటీవల జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రాధాకిషన్‌రావు, గట్టుమల్లు, మల్లికార్జున్‌తో పాటు కృష్ణారావు, వ్యాపారవేత్తలు చంద్రశేఖర్ వేగే, రాజశేఖర్ తలశిల, సూరెడ్డి గోపాలకృష్ణ, రవికుమార్, బాలాజీ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఓ సినీ నిర్మాత సైతం ఉండటంతో వారిని అరెస్టు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇదిలా ఉండగా.. వేణుమాధవ్, చంద్రశేఖర్‌కు మధ్య గతంలో ఆర్థిక పరమైన వివాదాలు ఉన్నాయి. 2018, 2021లో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో వేణుమాధవ్‌పై కేసులు కూడా నమోదయ్యాయి. సైబరాబాద్ పరిధిలో సైతం చంద్రశేఖర్, వేణుమాధవ్ మధ్య వివాదాలు ఉన్నాయని, గతంలో చంద్రశేఖర్‌పై సైబరాబాద్ పోలీసులు పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం, అడ్వయిజరీ బోర్డు తిరస్కరించడం కూడా జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఈ వివాదాలపై పోలీసులు ఆరా తీస్తున్నారని తెలిసింది. 2018లో జరిగిన ఈ వ్యవహారంపై తాజాగా దర్యాప్తు చేపట్టడంతో పోలీసు శాఖతో పాటు, జూబ్లీహిల్స్‌కు చెందిన పలువురు వ్యాపారవేత్తల్లో కూడా ఆందోళన మొదలైనట్టు సమాచారం. అధికారులపై ఉన్న కోపంతో ఆరేండ్ల తర్వాత తమను రోడ్డుపైకి లాగడం సరికాదు.. అంటూ కొంతమంది వ్యాపారవేత్తలు ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డికి సైతం మొరపెట్టుకున్నారని అత్యంత విశ్వసనీయంగా తెలిసింది.

కరెంట్ షాక్‌తో.. మృతి

మూసాపేట, ఏప్రిల్14: హోటల్‌లో మేకు కొడుతుండగా కరెంట్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌కు చెందిన రాజు(44) కూలీ. రోజు వారీ మాదిరిగానే పని కోసం కూలీల అడ్డా వద్దకు వచ్చాడు. కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీలోని హ్యాపీ హోమ్స్ టిఫిన్ సెంటర్‌లో పని నిమిత్తం వెళ్లాడు. టిఫిన్ సెంటర్‌లో మేకులు కొట్టేందుకు డ్రిల్ మిషిన్‌తో గోడకు రంధ్రాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు గోడలో ఉన్న కరెంట్ తీగలకు డ్రిల్ మిషిన్ తగిలి.. కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్థానిక దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విస్తృతంగా తనిఖీలు

రూ. 13.72 కోట్ల నగదు సీజ్..!

సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రూ.13.72 కోట్ల నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. కోటి 88 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, 20,090 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 167 కేసులు నమోదు చేసి, 161 మందిని అరెస్టు చేశామన్నారు. నగదు, ఇతర వస్తువులపై 340 ఫిర్యాదులు రాగా.. పరిశీలించి పరిష్కరించామన్నారు. 221 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారని, 2,686 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.26.91 లక్షల నగదు, రూ. 33,839 విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు చెప్పారు.

విదేశీ మద్యం స్వాధీనం

విదేశీ మద్యం పట్టుకున్న శంషాబాద్ జోన్ ఎక్సైజ్ పోలీసులు

బండ్లగూడ, ఏప్రిల్ 14: శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఓ ఫామ్‌హౌజ్‌పై దాడిచేసి, విదేశీ మద్యం పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ కథనం ప్రకారం.. శంషాబాద్ శివారు ప్రాంతంలోని అమెన్యూ సంఘీ ఫార్మ్స్‌లో అక్రమంగా విదేశీ మద్యం నిల్వ ఉంచినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు అదివారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 22 విదేశీ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం సీసాలకు ఎలాంటి సుంకం చెల్లించడంలేదని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రిషబ్, జ్యోతిదేబెస్, ప్రేమ్‌సింగ్, నర్సింహులును అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

నల్ల మచ్చలు పోగొడుతా..

ఆయుర్వేదం ముసుగులో మోసం

వెంగళరావునగర్, ఏప్రిల్ 14 : నల్ల మచ్చలను ఆయుర్వేద ఔషధాల ద్వారా నయం చేస్తామంటూ నమ్మించి, నగదు కాజేసి మోసం చేసిన ఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై అఖిల కథనం ప్రకారం.. బల్కంపేటకు చెందిన నీలేశ్ చంద్ మాథూర్ (61) ఫిబ్రవరి 2న బల్కంపేట సాయిబాబా ఆలయం వద్ద నిలబడి ఉండగా.. ఓ గుర్తు తెలియని వ్యక్తి అతడి వద్దకు వచ్చాడు. కాళ్లకు ఉన్న నల్ల మచ్చలను పరీక్షించిన ఆగంతకుడు.. దగ్గరికి వచ్చి మాట కలిపాడు. తన తల్లికి కూడా ఇదే తరహా మచ్చలు ఉండేవని, ఆయుర్వేద వైద్యంతో మచ్చలు తగ్గిపోయాయని నమ్మబలికాడు. మందు కోసం పటాన్‌చెరులో ఉండే డాక్టర్ రాజేశ్‌ను సంప్రదించాలని సూచిస్తూ.. ఓ ఫోన్ నంబర్ ఇచ్చాడు. ఇదంతా నిజమని నమ్మిన బాధితుడు.. మరుసటి రోజు డాక్టర్ రాజేశ్‌కు ఫోన్ చేసి, నల్ల మచ్చల సమస్యను డాక్టర్‌కు వివరించాడు. మరుసటి రోజు బల్కంపేటలోని బాధితుడి ఇంటికి రాజేశ్ వచ్చాడు. అనంతరం వేడి నీళ్లు, కొబ్బరి నూనె ఇవ్వాలని సూచించాడు. వేడినీళ్లు, కొబ్బరి నూనెను బాధితుడి నల్లమచ్చలపై రాశాడు. ఓ సూదితో నల్ల మచ్చలపై గుచ్చి, ఇత్తడి పైప్‌తో మచ్చల నుంచి రక్తాన్ని పీల్చాడు. దీంతో రక్తం చుక్కలు కింద ఏర్పాటు చేసిన తెల్ల కాగితంపై పడ్డాయి. ఇదంతా చెడు రక్తమని, ఇలా చెడు రక్తాన్ని పీల్చాలంటే ఒక్కొక్క చుక్కకు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నాడు. బాధితుడు సరే అనడంతో మొత్తం 40– 45 రక్తం చుక్కలను చూపి మొత్తం రూ.40 వేలను గూగుల్ పే ద్వారా బాధితుడి నుంచి వసూలు చేశాడు. అనంతరం ఓ లేహ్యాన్ని బాధితుడికి ఇచ్చాడు. ఈ మందును ప్రత్యేకంగా తయారు చేసిన నువ్వుల నూనెతో కలిపి మచ్చలపై ఉంచితే నయమవుతాయని చెప్పాడు. ఈ నువ్వుల నూనె చింతల్ చంద్రానగర్‌లోని శ్రీనాథ్ ఆయుర్వేదిక్ భండార్‌లో లభిస్తుందని, 30 గ్రాముల నూనె కొనుగోలు చేయాలని సూచించాడు. బాధితుడు 30 గ్రాముల కాకుండా రూ. 5 వేలు చెల్లించి 10 గ్రాముల నూనె కొనుగోలు చేశాడు. ఎన్ని రోజులు మందులు వాడినా మచ్చలు పోవడంలేదు. డాక్టర్ రజేశ్‌కు, శ్రీనాథ్ ఆయుర్వేదిక్ భండార్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా.. ఎవరూ స్పందించలేదు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు ఎస్‌ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ విక్రయ ముఠా అరెస్టు

10.5 కిలోల గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): ఒడిశా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి.. విక్రయిస్తున్న ముఠాను సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి, 10.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాళ్ కథనం ప్రకారం.. హైదరాబాద్ వట్టేపల్లికి చెందిన ఫైజల్ షేక్ లారీ డ్రైవర్. హైదరాబాద్‌లో గంజాయికి మంచి డిమాండ్ ఉన్నదని గుర్తించి, గంజాయి విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా.. ఒడిశాలోని మల్కాన్‌గిరికి చెందిన బిశ్వంత్ జిత్ అలియాస్ వరుణ్‌ను పరిచయం చేసుకున్నాడు. రెండు కిలోల గంజాయి ప్యాకెట్ రూ. 8000 కొని, హైదరాబాద్‌లో దానిని రూ. 15,000 నుంచి రూ. 20,000 వరకు విక్రయిస్తున్నాడు. కొన్ని రోజు కిందట బిశ్వంత్ జిత్ హైదరాబాద్‌కు వచ్చి రూ. 10.5 కిలోల గంజాయిని షేక్ ఫైజల్‌కు ఇచ్చి, వెళ్లిపోయాడు. తీసుకున్న గంజాయి నుంచి 1.5 కిలోలు వాచ్ రిపేరింగ్ చేసే షేక్ ఓబైద్ బజార్‌కు, బైక్ మెకానిక్ అయిన అన్వర్ అలీఖాన్‌కు ఒకకిలో పంపించాడు. అందరం కలిసి ఎక్కువ ధరకు విక్రయించాలని ప్లాన్ చేస్తుండగా.. సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 10.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు తదుపరి విచారణను శాలిబండ పోలీసులకు అప్పగించారు.

మొబైల్ యాప్ నుంచే విద్యుత్ సేవలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 14(నమస్తే తెలంగాణ): కొత్త విద్యుత్ కనెక్షన్ కావాలన్నా.. పేరు మార్పు చేసుకోవాలన్నా... లోడ్ ఛేంజ్ చేసుకోవాలన్నా... ఇలా సేవ ఏదైనా ఇంట్లోంచి కాలు కదపకుండానే మొబైల్ యాప్ నుంచే సేవలను పొందేలా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) శ్రీకారం చుట్టింది. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకుంటోంది. టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ స్వీయ పర్యవేక్షణలో అప్‌డేటెడ్ వెర్షన్‌లో మొబైల్ యాప్‌ను వాడుకలోకి తీసుకువచ్చారు. విద్యుత్ వినియోగదారులు తమ బిల్లుల చెల్లింపు, విద్యుత్ వాడకం, హిస్టరీ తెలుసుకోవడంతో పాటు సరఫరాలో ఉండే సమస్యల పరిష్కారం, విద్యుత్‌లో అంతరాయం, ఓల్టేజ్ హెచ్చు తగ్గులు, మీటర్ సమస్యలు, కొత్త మీటర్ మంజూరు, బిల్లింగ్ సమస్యలు, నూతన సర్వీసుల కేటగిరీలో గ్రీన్ టారిఫ్, సోలార్ రూఫ్ టాప్ దరఖాస్తు వంటి వాటిని జోడించారు. వీటితో పాటు పేరు మార్పు, చిరునామా మార్పు, కేటగిరీ మార్పు, అదనపు లోడ్, లైన్ షిఫ్టింగ్ వంటి వాటిని మొబైల్ యాప్ ద్వారా పొందేలా దీన్ని రూపొందించామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత యూఎస్సీ నంబరు నమోదు చేయడం ద్వారా అన్ని రకాల సేవలను పొందేలా దీన్ని రూపొందించారు.

కొత్త కనెక్షన్ నుంచి ఫిర్యాదుల దాకా మొబైల్ లోనే..

మొబైల్ యాప్ నుంచే ఫిర్యాదులు..

విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తినా, ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసేలా యాప్‌ను రూపొందించారు. విద్యుత్ చార్జీలకు సంబంధించిన టారిఫ్ వివరాలు, భద్రతకు సంబంధించిన సూచనలను అరచేతిలోని మొబైల్ యాప్ నుంచే సులభంగా పొందేలా టీఎస్ఎస్‌పీడీసీఎల్ యాప్‌ను ఆధునీకరించి అందుబాటులోకి ఉంచారు. దాదాపు పది లక్షల మంది వినియోగదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగిస్తున్నామని అధికారులు తెలిపారు. మొత్తంగా అరచేతిలోనే విద్యుత్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం, సేవలను పొందేలా ఈ యాప్‌ను ఆధునీకరించారు. మొబైల్ యాప్‌తో పాటు వెబ్‌సైట్‌లోనూ ఆన్‌లైన్ సేవలను సులభంగా పొందవచ్చని అధికారులు తెలిపారు.

ఔటర్‌పై ప్రమాదం

ఇద్దరు మృతి..

ముగ్గురికి గాయాలు

బండ్లగూడ, ఏప్రిల్ 14: రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగం, నిర్లక్ష్యంగా కారు నడిపి డివైడర్‌ను ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. రాజేంద్రనగర్ ఎస్సై రవికిరణ్ కథనం ప్రకారం.. కాకినాడకు చెందిన గౌతంసాయి (24), ఆనంద్(31), తనూజ, ప్రకాశ్, సూర్యతేజ గౌచ్చిబౌలిలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. వీరందరూ శనివారం సాయంత్రం శంషాబాద్‌లోని గోకటి ఆట ఆడేందుకు కారులో వేళ్లారు. అక్కడి నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంటికి బయలుదేరారు. హిమయాత్‌సాగర్ వద్దకు రాగానే.. వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో గౌతంసాయి, ఆనంద్ అక్కడికక్కడే మృతి చెందగా.. తనూజ సూర్యతేజ్, ప్రకాశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

వెంగళరావునగర్, ఏప్రిల్ 14: భార్యతో గొడవపడిన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. సూర్యాపేటకు చెందిన జె. అశోక్(29) రహ్మత్‌నగర్‌లో తన కుటుంబంతో కలిసి ఉంటున్నారు. అశోక్ డ్రైవర్. అతడి భార్య ఓ ప్రైవేట్ కంపెనీలో హౌస్ కీపింగ్‌గా పని చేస్తుంది. వీరి కుమారుడు అమ్మమ్మ వద్ద పెరుగుతున్నాడు. ఇటీవల అశోక్ ఉద్యోగం మానేసి, ఇంటి పట్టనే ఉంటున్నాడు. నిత్యం భార్యతో గొడవలు జరుగుతున్నాయి. తన కుమారుడిని బాగా చూసుకోవాలి.. తాను చనిపోతున్నాను.. అంటూ అత్తకు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే ఆమె కూతురుకు ఫోన్‌చేసి.. అల్లుడు ఫోన్ చేసిన విషయం చెప్పింది. డ్యూటీకి వెళ్లిన ఆమె.. ఇంటికి చేరుకునేలోపే అశోక్ ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. అశోక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో..

మేడ్చల్, ఏప్రిల్ 14 : రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సురారం గ్రామానికి చెందిన సిద్ధి రాములు (58) మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ప్రతి రోజూ గ్రామం నుంచి డ్యూటీకి వచ్చి, తిరిగి వెళ్తుంటాడు. ఆదివారం ఉదయం డ్యూటీకి వచ్చిన సిద్ధి రాములు పని వేళల అనంతరం మేడ్చల్‌కు వచ్చి, రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉన్న పరిచయస్తులతో మాట్లాడాడు. తిరిగి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మేడ్చల్ నుంచి మేడ్చల్ పారిశ్రామిక వాడ వైపు వెళ్తున్న ఆయన.. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సమీపంలో వెనుక నుంచి వచ్చిన ప్రైవేట్ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధి రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రేషన్ బియ్యం పట్టివేత

జీడిమెట్ల, ఏప్రిల్ 14 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జీడిమెట్ల సుభాష్‌నగర్‌లో 3,800 కిలోల పీడీ ఎస్ బియ్యాన్ని సింగిశెట్టి వెంకటేశ్వర్లు తన ఇంట్లో నిల్వ ఉంచాడు. విశ్వసనీ య సమాచారం మేరకు జీడిమెట్ల పోలీసులు వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకొని విచారించారు. అక్ర మంగా నిల్వ చేసిన బియ్యాన్ని స్వాధీ నం చేసుకొని కేసు నమోదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523. NT-311979_All

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్టక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: చార్‌ధామ్ యాత్ర 26 మే, జోధామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

PLOT FOR SALE



★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ।।లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో